

పెరుమాండ్ల శ్రీదేవి

ఎన్నెన్ని అద్భుతాల సంగమం ఈ జీవితం. మరెన్ని అనుభూతుల సమాహారం ఈ జీవితం. నిన్నటి వరకు నాది అనుకున్నదేదీ తనది కాకుండా పోతుంది. దేని గురించి అయితే మనిషి ఆలోచించడో చిత్రంగా అదే అతని సొంతమవుతుంది. అది విధి వైపరీత్యం అనుకున్నా, కర్మ సిద్ధాంతం అనుకున్నా అది మనిషి జీవితాన్ని పూర్తిగా ప్రభావితం చేస్తుందన్నది నిజం.

మరి అదే విధి నా జీవితాన్ని ఎలా లిఖించిందో కానీ ప్రస్తుతం నా మనసు మా ఇంటికి రెండిల్లవతల ఉండే అమ్మాయి గురించే ఆలోచిస్తోంది. వయసులో ఉన్న యువకుడు అమ్మాయిల గురించి ఆలోచించడం మీకు వింతగా అనిపించకపోవచ్చు. కాని నాకు వింతగానే అనిపిస్తోంది. ఎందుకంటే నేను ఎందరో అమ్మాయిల్ని చూసాను. వారిని టీజ్ చేసాను. ఏడిపించాను. మరి కొందరితో అయితే స్నేహం చేసాను. టీజింగ్ చేసినా, స్నేహం చేసినా అది అక్కడి వరకే.

ఇంతవరకూ ఏ అమ్మాయీ నా మనసులోకి ఏమో కాని కనీసం నా ఆలోచనల్లో కూడా చోటు సంపాదించుకోలేక పోయింది. కాని ఈ అమ్మాయి అలా కాదు. ప్రతి క్షణం నా తలపుల్లోకి వస్తుంది. నేను ఏ పని చేస్తున్నా నీడలా నన్ను వెన్నంటి వున్నట్టే అనిపిస్తోంది.

చివరికి అద్దంలో నా ప్రతిరూపాన్ని చూసుకున్నా నా వెనకాల నిలబడి నన్ను చూసినట్టే అనిపిస్తోంది. నాకు తెలిసీ ఇంతలా నేను ఎపుడూ డిస్టర్బ్ కాలేదు. ఇదే మొదటిసారి. మరి ఏమిటిది. ఏమంటారు ఈ భావాన్ని. ప్రేమ అనా. ఆ ఊహ రాగానే చిత్రంగా నా మనసు స్పందించింది. ఇదీ అని చెప్పలేని అనుభూతి పరిమళమేదో నా హృదయం నిండా పరుచుకుంది.

రోజూ సాయంకాలం అయిందంటే ఫ్రెండ్స్ అందరితో కలిసి నాలుగు రోడ్లు కలిసే దగ్గరికి చేరిపోయి బాతాఖానీ వేసేవాడిని కానీ అదేంటో ఆ అమ్మాయిని చూసిన దగ్గర్నించీ అసలు ఇల్లు వదిలి వెళ్ళలేకపోతున్నాను. పశ్చిమాన సూర్యుడు అస్తమిస్తున్నాడనగా ఆమె డాబా ఎక్కుతుంది. ఎర్రటి సూర్యుడినీ, నారింజరంగు దాల్చిన ఆకాశాన్నీ చూస్తూ అలాగే ఉండిపోతుంది.

ఆ సమయంలో......... పచ్చటి ఆమె మోముపై సంధ్య వర్ణపు ఛాయ పరుచుకుని ఆమె అందం మరింత ద్విగుణీకృతమవుతుంది. గాలికి అలల్లా ఎగిరే ఆమె నల్లని కురులు చందమామ వెనుక దాగి దోబూచులాడుతున్న మేఘాల సమూహంలా ఆమె మోమును ముద్దాడుతుంటాయి. పికాసో కుంచెలాంటి నాసిక.అన్నిటికీ మించి ఆమెలో నన్ను అమితంగా ఆకర్షించింది ఆమె కళ్ళు.

అవును. ఆమె కళ్ళు. నిర్మల నిశ్చల నీటి తటాకంలో అల్లనల్లనలా తారట్లాడే మీనాల్లా ఉంటాయి. అమాయకంగా చూసే ఆమె

చూపు నాలో వలపు కెరటాలు.... ఉవ్వెత్తున ఎగిసేలా చేసింది. నన్ను నాకు కాకుండా, నన్ను నన్నుగా నిలవనీయకుండా చేస్తోంది. కానీ, ఎన్నాళ్ళిలా?

ఆమె డాబా ఎక్కడం, నేనూ ఎక్కడం. ఆమె ఆకాశాన్ని చూడటం, నేను ఆమెను చూడటం..... ఎన్నాళ్ళిలా.... నాకేమీ అర్ధం కావడం లేదు.

చిరు చీకట్లు ముసురుకుంటుండగా ఆమె డాబా దిగిపోతుంది. ఆమె అలా కదిలి వెళుతున్నపుడు ఆమె ఒక కదిలే వెన్నెల దీపంలా కనిపిస్తుంది. మనసంతా తీయని వేదన పరుచుకుంటుంది.

కదిలే దీపశిఖలా ఆమె అలా వెళుతుంటే ఆమెతో పాటు నా ప్రాణం కూడా వెళుతున్నట్టుగా అనిపిస్తుంది. జీవంలేని దేహంలా నిస్సత్తువగా నేనూ దిగిపోతాను. కాని, నా హృదయం నిండా ఆమే.

అమ్మ "ఏమయిందిరా, నీకు" అని అంటుంది. ఏమని సమాధానం చెప్పగలవు.

"చదువు ఒత్తిడి ఎక్కువ ఉందేమో వాడికి" నాన్న సర్దుబాటు. "కామోసు" అమ్మ అంగీకారం.

కాని, వారి ఆలోచనలకు విరుద్ధంగా ఉన్నాయి నా ఆలోచనలు. ఒక చదువనే కాదు అసలు ఏ విషయంలోనూ మనసు లగ్నం కావడం లేదు. ప్రేమ మనిషినీ, మనసునీ ఇంతగా మెస్మరైజ్ చేయగలదని ఎవరయినా చెపితే నేను నమ్మేవాడిని కాదు.

కాని, ఇది నా స్వానుభవం. ఎలా నమ్మకుండా వుండను. రోజులు గడుస్తున్నాయి. రోజు రోజుకీ ఆమె మీద ప్రేమ పెరుగుతుందే కానీ తరగడం లేదు. నాది ఆకర్షణ అయితే ఈ సరికి నా మనసులో ఆమె పట్ల కలిగిన ఫీలింగ్స్ ఈ సరికి మాయం కావాలి. అలా జరగలేదు సరి కదా. ఆమె లేకుండా నేను ఏమయిపోతానో అనే స్టేజికి వచ్చాను.

ఉత్తుంగ తరంగంలా ఎగిసి పడుతున్న నా ప్రేమ భావనలను నా చిన్ని గుండెలో అదిమి పెట్టుకోలేకపోతున్నాను. ఆ ప్రయత్నంలో మనసు అస్థిమితత్వానికి గురి అవుతోంది. నాలోని నా అంతస్సంఘర్షణకి పరిష్కారం.... నా ప్రేమని ఆమెకి తెలియజేయడం. ఆమె అంగీకరించినా, నిరాకరించినా అది తరువాతి విషయం. కాని, ముందుగా ఆమెకు నా ప్రేమ సంగతి తెలపాలి. ఆ నిర్ణయానికి వచ్చాక నా మనసు తేలిక పడింది.

★ ★ ★ ★

తెల్లవారింది.

నగరమంతా మేల్కొంది. మధురోహలలో ఊయలలూగి అలసి సొలసి ఆదమరచి నిదురించిన నా మనసు కూడా మేల్కొంది. ఎన్నడూ లేనంత హుషారుగా నా మది ఒళ్ళు విరుచుకుంది. ఇదీ అని చెప్పలేని నూతనోత్సాహం నా అణువణువునా పాకింది.

ఈ ఆనందానికి కారణం ఈ రోజు నేను ఆ అమ్మాయిని కలిసి నాలోని ప్రేమ సంగతి తెలియచేయాలని నిర్ణయించుకోవడమే.

ఉత్సాహంగా ఫ్రెష్ అయి "అమ్మా కాఫీ తీసుకురా" అంటూ సోఫాలో కూచుని టీపాయ్ మీది పేపర్ చేతిలోకి తీసుకోబోయిన నేను ఆ పేపర్‌లో వున్న అమ్మాయి ఫోటో చూసి ఆశ్చర్యపోయాను.

ఆ పేపర్‌లో ఎవరినయితే నేను ఆరాధిస్తున్నానో ఆ అమ్మాయి వీణ వాయిస్తూ ఉన్నట్టుగా వున్న ఆమె ఫోటో సాక్షాత్తు ఆ సరస్వతీదేవిని తలపిస్తోంది.

రోజువారి దినపత్రికకు అనుబంధంగా వచ్చే ఆ పేపర్‌ని ఆత్రుతగా చేతిలోకి తీసుకున్నాను.

"సమాజ సేవలో అంధ గాయకురాలు కుమారి విపంచితో ఇంటర్వ్యూ అన్న అక్షరాలను చదివిన నాకు ఒక్కసారిగా నా కాళ్ళ క్రింద భూమి కదిలినట్టనిపించింది.

"అంధ గాయకురాలు" అం..టే... అం..టే తనకు కళ్ళు లేవా. గుండెను ఎవరో కత్తితో చీరుతున్నంత బాధ.

సృష్టిలోని అందమంతా కలబోసుకున్న ఆ కళ్ళు, ఈ సృష్టిలోని ఏ అందాన్నీ చూడలేవు. తను ఎవరినీ చూడలేదు. ఆ నిజాన్ని జీర్ణించుకోలేక నిస్సత్తువగా సోఫాకి జారగిలబడి పోయాను.

"దీపక్ కాఫీ" అమ్మ పిలుపు. నెమ్మదిగా కళ్ళు తెరిచాను.

"ఏంటిరా... అలా వున్నావు. ఒంట్లో బాగాలేదా" కాఫీ కప్పు నా చేతికి ఇచ్చి నుదుటిమీద చేయి వేస్తూ అంది అమ్మ.

"అదేం లేదమ్మా, కాస్త తలనొప్పిగా ఉంది" అన్నాను.

"సరే, కాఫీ తాగి రెస్ట్ తీసుకో" చెప్పి అమ్మ వెళ్ళిపోయింది.

కాఫీ కప్పు అక్కడే పెట్టి పేపర్‌లోని విపంచి ఇంటర్వ్యూని చదవసాగాను.

"అన్ని అవయవాలు సరిగా ఉన్న మనుషులే తాం క్షేమంగా ఉంటే చాలు అనీ, ఎదుటి వాళ్ళు ఏమయిపోతే నాకేంటి అనుకునే నేటి సమాజంలో ఒక అంధురాలు కూడా తన లోపానికి కృంగిపోకుండా, ఆత్మ విశ్వాసంతో చదువులోను, సంగీతంలోనూ రాణించి గాయనిగా తనకంటూ ఒక ప్రత్యేక స్థానానికి చేరుకున్న కుమారి విపంచి అందరికీ ఆదర్శ

స్వగృహ ఫుడ్స్
Swagruha® Foods
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
Opp : P.W.D. Grounds, M.G. Road, VIJAYAWADA - 10
Phone : 2475763, Fax : 0866 - 2480200.
Eluru Road (Canara Bank Building).
Near Vijaya Talkies, Vijayawada - 520 002. Ph : 6626263.
10/2, Arundelpet, Guntur - 522 002. Ph : 2235350.
Visit us : www.swagruhafoods.net

ప్రాయురాలు. అంతే కాకుండా ఇంట్లో ఉండే ఖాళీ సమయాన్ని వృధా చేయకుండా ఆ సమయంలో కూడా బొమ్మలు తయారు చేస్తుంది. ఆ బొమ్మల తయారీ ద్వారా వచ్చే లాభాలలో, తన కచేరీల ద్వారా వచ్చే ఆదాయంలో కొంత మొత్తాన్ని వివిధ స్వచ్ఛంధ సంస్థలకు విరాళంగా అందచేస్తున్న ఆమె మానవత్వాన్ని అందరూ అభినందించాల్సిందే."

ఇదీ ఆమె ఇంటర్వ్యూకి ముందు ఇంట్రడక్షన్

నా హృదయంలో ఇన్ని రోజులు తిష్ట వేసుకున్న అమ్మాయికి కళ్ళు లేవు. అన్న నిజం నన్ను ఎంత కుదుపు కుదిపిందో, ఆ ఇంట్రడక్షన్ చదివాక అంతకంటే ఎక్కువగా సంచలనానికి గురి అయ్యాను.

ఇంటర్వ్యూ చదవడం పూర్తి అయ్యాక కాసేపటికి గానీ నేను తేరుకోలేకపోయాను. అంతగా అప్రతిభుడనయ్యాను నేను.

ఇంటర్వ్యూలో ఆమె ఇచ్చిన సమాధానాలలో ఎక్కడా తనకు కళ్ళు లేవన్న బాధ గానీ, న్యూనతాభావం గానీ ఎక్కడా కనిపించలేదు. ప్రతి అక్షరంలోనూ ఆత్మవిశ్వాసమే గోచరించింది.

"పట్టుదల, కార్యదీక్ష, అందమైన మనసు మనిషికి ముఖ్యమనీ వాటి ముందు శారీరక లోపం అనేది చాలా చిన్న విషయంగా కనిపిస్తుందనీ" ఆమె ఒకప్రశ్నకి ఇచ్చిన సమాధానం.

నిజమే. తనకున్న లోపాన్ని అసలు లోపంగానే పరిగణించకుండా, బి.ఎ. మ్యూజిక్‌లో గోల్డ్‌మెడల్ సాధించి, మంచి గాయనిగా, మానవతామూర్తిగా అందరి దృష్టిలో ఎంతో ఉన్నతంగా ఎదిగింది.

ఒకప్పుడు శారీరక లోపం వున్న వారిని చూస్తే జాలి పడేవాడిని. కాని ఇపుడు నన్ను నేను చూసి జాలి పడుతున్నాను.

తండ్రి సంపాదిస్తుంటే కూచుని తింటూ, అత్తెసరు మార్కులతో డిగ్రీ పాసయి, పి.జి.ని కూడా అదే స్థాయిలో గెటాన్ చేస్తూ ఫ్రెండ్స్‌తో సరదాలూ, సిగరెట్లూ, షికార్లు మెయిన్‌టైన్ చేస్తూ ఎంజాయ్ పేరుతో బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించే నాలాంటి యువకులు నేడు సమాజంలో కోకొల్లలు. మరి నాలాంటి మానసిక వైకల్యం వున్నవారికి శారీరక వైకల్యం వున్న వారిని చూసి జాలిపడే అర్హత వుందా. ఒకవేళ వుందనుకుంటే అంతకంటే హాస్యాస్పదం మరొకటి లేదేమో.

ఎవరెస్టు శికరమంత ఉన్నత వ్యక్తిత్వంతో ఎదిగిపోయిన తనని, అధః పాతాళంలో వున్న నేను ప్రేమించే అర్హత వుందని ఎలా అనుకోవాలి. అసలు నేను ఆమెకు తగిన వాడిని కాదేమో. మెదడు అరల్లో సుదులు తిరుగుతున్న ఆలోచనలు.

నెమ్మదిగా నా మస్తిష్కాన్ని కమ్ముకున్న అజ్ఞానపు పొరలు నా కంటిని కమ్ముకున్న అవివేకపు తెరలు తొలగిపోయాయి. ఇపుడు నా చుట్టూ వున్న ఈ ఉషోదయం నాకు స్వచ్ఛంగా కనిపిస్తోంది. ఇపుడు ఏ కల్మషం లేని వెలుగును నేను దర్శిస్తున్నాను.

ఆరోజు నుండి నేను నిరంతరం శ్రమించాను. సాయంకాలం ఫ్రెండ్స్‌తో హస్కు వేయడానికి పెట్టుకున్న సమయాన్ని లైబ్రరీ కోసం కేటాయించాను. ఆ తరువాత మిగిలిన సమయాన్ని ఇంట్లోనే ట్యూషన్స్ చెప్పడం కోసం కేటాయించాను. మిగతా సబ్జెక్ట్స్‌లో ఎలా వున్నా, నేను మొదటి నుండీ మ్యాథ్స్‌లో పర్‌ఫెక్ట్. ఎంత బాగా చేయగలనో అంత బాగా విడమర్చి చెప్పగలను. అందుకే ట్యూషన్స్‌కి మ్యాథ్స్ సబ్జెక్ట్‌ని ఎన్నుకున్నాను.

ట్యూషన్స్ అయిపోయాక కాసేపు టి.వి చూసేవాడిని. అదికూడా వార్తలకి, బ్రెయిన్ ఆఫ్ ఆంధ్రా లాంటి ప్రోగ్రామ్స్ చూసేవాడిని. భోంచేసి పడుకునే ముందు నా క్లాస్‌బుక్స్ చదివేవాడిని.

ఫ్రెండ్స్ కోసం, వారిని కలవడం కోసం, సన్‌డే, సెకండ్ సాటర్‌డేలు, ఇంకా మిగతా హాలిడేస్‌ను కేటాయించాను. నాలోని మార్పుని చూసి నా ఫ్రెండ్స్‌కూడా మారడానికి ప్రయత్నించసాగారు. అది నాకు మరింత ఆనందాన్ని కలిగించింది.

నాలో వచ్చిన ఈ ఊహించని మార్పుకి అమ్మా నాన్నల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. వారి కళ్ళల్లో మెరుస్తున్న ఆనందం నన్ను మరింత కార్యోన్ముఖుడిని చేసింది. చూపు లేకున్నా, సృష్టిలోని అందాన్ని అస్వాదించగలిగే విపంచి నాకు నిలువెత్తు ప్రేరణగా నిలిచింది.

నా శ్రమకు ఫలితంగా పి.జి. గోల్డ్‌మెడల్ సాధించాను. నా అదృష్టం కొద్దీ అదే సంవత్సరం లెక్చరర్ పోస్టులు పడ్డాయి. రాత్రింబవళ్ళు కష్టపడి చదివాను. ఫలితంగా లెక్చరర్ జాబ్ సంపాదించాను. జాబ్ ఆర్డర్ కాపీ నా చేతిలో పడగానే ఎంతో రిలీఫ్‌గా ఫీల్ అయ్యాను.

# చార్మినార్ నానీలు

రవివర్మా, డావిన్సీ
కుంచెకు పంచామృతమద్దారా !
దమయంతీ
మోనాలిసా
కల్యాణమా
గొప్ప పని చేశావు
నా యిష్టా యిష్టాల్ని
పుట్టింట్లోనే పెట్టించావు

కాశ్మీరు
భూతల స్వర్గమా !
మరి
మంచు ఎర్రబడుతోందేమిటి !
బల్దియా హడావుడి
నాలుగేరోజులా !
ఫుట్‌పాత్‌లు
మళ్ళీ మాయమయ్యాయి.

వద్దంటున్నా
వలసపోతారెందుకు.
కన్నతల్లి, ఉన్నవూరు
అంతే సంగతా !
అప్పనంగా
అప్పులు తెస్తూ పొంది
తెల్లోడు
మళ్ళీ వస్తాడట !

- కన్నోజు లక్ష్మీకాంతం

విపంచికి తగిన వాడిని అని అనిపించుకోవాలనే నా లక్ష్యం నెరవేరినట్టుగా భావించాను. ఇక మిగిలింది నా "గమ్యం" చేరుకోవడమే.

నా లక్ష్యం విపంచికి తగినవాడిగా అర్హత సంపాదించడమయితే, నా "గమ్యం" విపంచిని చేరుకోవడం. అమ్మా నాన్నలకి తన గురించి చెప్పాను. ముందు ఒప్పుకోలేదు. కాని ఆ తరువాత విపంచిని చూసిన దగ్గర్నించి నాలో కలిగిన స్పందనలని, నా ఫీలింగ్స్‌నీ, ఆమె నుండి నేను పొందిన స్ఫూర్తినీ, ప్రేరణని అంతటినీ విడమరచి కన్విన్సింగ్ చేసి నేను తనని ఎంతగా ప్రేమించింది తెలియచేశాక చివరికి ఎలాగోలా ఒప్పుకున్నారు.

విపంచి తల్లిదండ్రులతో మాట్లాడారు. వాళ్ళు ఆనందం పట్టలేక అమ్మా, నాన్నల చేతులు పట్టుకున్నారు. అమ్మా నాన్నలకు మనసులో ఎక్కడో ఏమూలో వున్న కాస్త అయిష్టం కూడా విపంచిని చూడగానే మాయమయింది. విపంచి కూడా నాతో పెళ్ళికి ఒప్పుకుందని తెలియగానే అంతవరకూ నేను పడ్డ టెన్షన్ పోయి మనసంతా ఊహల పల్లకిలో ఊరేగింది.

★ ★ ★ ★

విపంచితో నా వివాహం ఘనంగా జరిగింది. అందరూ నన్ను ఒక అంధురాలికి కొత్త జీవితాన్ని ప్రసాదించిన త్యాగమూర్తిలా, ఆదర్శ ప్రాయుడిగా పొగిడారు. అలా అన్నవారందరికీ నేను ఒకే సమాధానం చెప్పాను.

"నేను తనని అంతగా ప్రేమించానంటే, పెళ్ళి చేసుకున్నానంటే కారణం అది నా గొప్పదనం కాదు. నన్ను అంతగా ప్రభావితం చేసిన ఆమెది. నేను తనకి కొత్త జీవితాన్ని ఇవ్వటం కాదు. తనే నన్నీస్థాయిలో నిలబెట్టిన దేవత. దయచేసి నన్ను త్యాగమూర్తిని చేయకండి" అని.

★ ★ ★ ★

తెల్లచీరతో జడలో మల్లెపూలతో, చేతిలో పాలగ్లాసుతో నా ఎదుట నిలబడింది విపంచి.

నెమ్మదిగా తన చుబుకాన్ని నా చూపుడు వేలితో పైకెత్తాను. వెన్నెల దీపాల్లాంటి విపంచి కళ్ళ నుండి కన్నీళ్ళు.

"ఏయ్ ఏమిటిది" కంగారుగా అన్నాను.

"నే..నేనం...టే మీ..కు ఎం..దు..కిం..త ప్రేమ, కళ్ళనిండా అమావాస్యను నింపుకున్న దాన్ని, నాలో ఏం చూసి ప్రేమించారు" అంది కన్నీళ్ళు నిండిన నయనాలతో.

"నిజం చెప్పనా"

"ఊ...."

"ఇదిగో నీ ఈ కళ్ళను చూసే నేను ప్రేమించింది. ఎన్నెన్ని భావాలు పలుకుతాయో మరెంత వెన్నెలను కురిపిస్తాయో తెలుసా నీ కళ్ళు నీ నీలాల కనుపాపల్లో ప్రతిరోజూ నా ప్రతి బింబాన్ని చూసుకోవాలని నా తపన" అన్నాను.

నా సమాధానం విని ఆరాధనగా, ఆర్తిగా నా గుండెల్లో గువ్వలా ఒదిగిపోయింది నా జీవన "విపంచి".

# కాలిబాట

ఈ పల్లెనించి ఆ రోడ్డు దాకా పోతుంది
ఈ కాలిబాట
పంట పొలాల ప్రదక్షిణలు చేస్తూ
లెక్కలేనన్ని సంవత్సరాలు గడిచిపోయాయి
హోలీ పాటలూ
వానాకాలపు మల్హార్ రాగాలూ
అలకలూ బతిమాలడాలూ
మోసాలూ వంచనలతో
ఇరవై నాలుగ్గంటలూ గడిచాయి
ఎన్నో బాధల్ని మోసుకెళ్ళిన పాదాల గుర్తులు

భూగర్భంలోంచి
ఈ బాట దానంతటదే హఠాత్తుగా
రూపుదిద్దుకోలేదు
ఎన్నో అడుగులు కలిసి నడిచాయి
ఈ నాటికీ అలాగే నడుస్తున్నాయి
ఎవరూ నడవనప్పుడు కూడా
తపతపమని అడుగుల సవ్వడి వినిపిస్తూనే
ఉంటుంది
కాళ్ళున్న వాళ్ల చరిత్ర పుటలు
ఒక్కొక్కటిగా తెరుచుకుంటాయి
ఎవరో తడుతున్నారనుకుని
ఏనాడో మనని వదిలి వెళ్ళిపోయిన
తాత ముత్తాతలు
గోరీలూ, సమాధులూ తెరుచుకుని
లేచి వస్తారు.

చలి రాత్రుల్లో మంచు ముసుగేసుకున్న పల్లె
మంచాల్లో ముడుచుకుని పడుకున్నాక
కప్పుకున్న బొంతల్లోంచి తల బైటపెట్టి
కొన్ని ముఖాలు తొంగి చూస్తాయి
పట్నం కేసి పోయే రోడ్డు
ఇంకో అడవి వైపుకి
కాలిబాట వెంట వెళ్తుంది

తను వెళ్లదు
కానీ జనం వెళ్తారు దానిమీద
రైతు నాగలి భుజానికెత్తుకుని
జోడెడ్లని అదిలిస్తూ
పొలం దున్నటానికి బైలుదేరినప్పుడు
పసిపిల్లలా మారాం చేస్తుంది
అతని కాళ్లకిందనించి ఒక్క ఎగురు ఎగిరి
భుజాన్నెక్కి కూర్చుంటుంది ఈ బాట

ఎండనీ వాననీ భరించి భరించి
మొహమంతా ముడతలు పడిపోయింది
కాలి పగుళ్లు పెట్టే బాధా
పారతో పనిచేసి పనిచేసి
అలుపు తీర్చుకుంటున్న కూలివాడి
గుండె చప్పుడూ
ఆ మొహంలో ఇమిడిపోతున్నాయి

ఈ కాలిబాట
గుడగుడలాడే ఆకలి పొట్టకీ
రొట్టెకీ మధ్య ఉండే
ఒక వంతెనగా మారి
మౌనంగా పరుచుకుంటుంది.

మూలం : అనిల్ మిశ్రా
అనువాదం : ఆర్. శాంతసుందరి